# అమ్ములు

తెల్లవారుతూనే సీతాకోకచిలుకొకటి
ఇల్లంతా రంగులు పరిచేస్తూ
పరుగులు పెడుతుంది..

తన బుజ్జి చేతుల
స్పర్శ కోసం
పెరట్లోని పూల నిరీక్షణ

కొత్తబొమ్మలు ఎన్ని వచ్చినా
ఆటలన్నీ అమ్మతోనే!

బయట జాబిలి
నవ్వుతూ పిలుస్తున్నాడు
ఉహూ.. రానంటూ
నాన్నారి మెడచుట్టూ
చేతులేసి  నిద్రలోకి జారుకుంది

ఇక ఈ రోజుకి
దీపావళి సర్దుమణిగింది!

- నిషిగంధ